


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 8 మే 2025 | 13 పేజీలు


## కొనుగోలు కేంద్ర్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం

# రైతును వెంటాడుతున్న అకాల వర్షాలు..!





సూర్య గంభీరావుపేట

అన్నదాతను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. గంభీరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల అర్ధరాత్రి ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం ఆరబెట్టడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరి కోతలు మొదలు పెట్టినప్పటి నుండి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించే వరకు ఎన్నో ఇబ్బందులు అధిగమించాల్సిన పరిస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్న కొనుగోలు చేయడం లేదంటూ అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు.

- కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్ద అవుతున్న ధాన్యం
- కొనుగోళ్లలో జాప్యం
- ధాన్యం బస్తాల తరలింపునకు లారీల కొరత
- తరుగు పేరిట దోపిడీకి పాల్పడుతున్న మిల్లర్లు
- పట్టించుకోని అధికారులు

2లో

## గంగాధర బస్ స్టేషన్‌లో

# ప్రయాణికులు ఫుల్.. సౌకర్యాలు నిల్

- ప్రయాణప్రాంగణం అపరిశుభ్రం.. చుట్టూ పిచ్చి మొక్కలు
- దుమ్ముతో నిండుతున్న ప్రాంగణం.. పందుల స్వైర్యా విహారం

సూర్య గంగాధర

2లో





## భూభారతి రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోవాలి

- భూ సమస్యలను అధికారులు వెను వెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సూర్య కరీంనగర్ ప్రతినిధి/ సైదాపూర్

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం లోని గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా (మిగతా 2లో)

# పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు..



- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- పేరుకు పోతున్న విద్యుత్ బకాయిలు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి మున్సిపాలిటీలో వీధి దీపాల నిర్వహణ గాడి తప్పింది. పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. విద్యుత్ వృధాను అరికట్టాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తు న్నారు. విద్యుత్ వృధాను అరికట్టాల్సిన వారే నిర్లక్ష్యంగా (మిగతా 2లో)




## కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం..

# రైతును వెంటాడుతున్న అకాల వర్షాలు...!

**సూర్య గంభీరావుపేట**

కొనుగోలు కేంద్రాలలో లారీల కొరతతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తూకం వేసిన ధాన్యం రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలోనే ఉంచడంతో మిల్లర్లు తరుగు పేరుతో కోత విధిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలిస్తే బాగుండేదని ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు లారీలు పెట్టడం వలన ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. మరోవైపు అకాల వర్షాలు రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాలు రోడ్లపై ధాన్యం కుప్పలు తడిసి ముద్ద అవుతున్న అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని రైతులు కోరుతున్నారు.

### ధాన్యం తరలించడం లేదు.



కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లు తూకం వేసి వారం రోజులు గడుస్తున్న తరలించడం లేదు. సెంటర్ నిర్వాహకులను అడిగితే లారీల కొరత, హమాలీలు కొరత ఉందని చెబుతున్నారు. వర్షాలతో వడ్లు తడిసిపోతున్నాయి.

**- బండ రమేష్, రైతు, ముస్తఫానగర్**

### మిల్లర్లు కోత విధిస్తుండ్రు..



కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం ఎప్పుడు కొంటారో తెలియడం లేదు. అకాల వర్షం ఆగమాగం చేస్తుంది. గతంలో ఎప్పుడు ఇలా కాలేదు. రోజుల తరబడి తూకం వేసిన ధాన్యం తరలించడం లేదు.తూకం వేసిన ధాన్యాన్ని మిల్లర్లు లారీకి 6సంచులు కోత విధిస్తుండ్రు.

**- గౌరీ గారి నాగరాజుగౌడ్, రైతు, ముస్తఫా నగర్.**

### కాంట పెడుతలేరు.



కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు గడుస్తున్న కాంట పెట్టడం లేదు. టార్పానిల్ కవర్లు కిరాయికి తీసుకువచ్చి రోజులు గడుస్తుంది. ఒక్కో టార్పాలిన్ కు రూ. 20 చెల్లిస్తున్నాం. రైతులపై తీవ్ర భారం పడుతుంది. సన్న వడ్లను కూడా తూకం వేయడం లేదు. వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ధాన్యాన్ని తూకం వేసి వెంటనే తరలించాలి.

**- గంట శ్రీనివాస్, రైతు, గంభీరావుపేట**

# గంగాధర బస్ స్టేషన్ లో ప్రయాణికులు ఫుల్.. సౌకర్యాలు నిల్

**సూర్య, గంగాధర**

గంగాధర నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం.. మూడు జిల్లాలకు కూడలి..... దూర ప్రాంతాల నుండి ప్రయాణికులతో సందడిగా ఉన్న గంగాధర బస్ స్టేషన్ చుట్టూ పిచ్చిమొక్కలు, అపరిశుభ్ర వాతావరణం కలుషితం అవుతుంది. వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు అధికంగా రావడం ప్రయాణికుల రద్దీ ఉండడం పైగా దింతో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అసౌకర్యాలతో కొట్టు మిట్టడుతున్నారు. కూర్చోవడానికి సరిపడా బెంచీలు లేక చెట్ల క్రింద వేచి చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. బస్సు వచ్చిందంటే ఊపిరి ఆడకుండా దుమ్ము రావడం తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూడలి ప్రాంతంలో బస్సులు నిలుపకపోవడం శుభ పరిణామం అయినా బస్ స్టేషన్ లో కనీసం సౌకర్యాలు లేకపోవడం పై మండిపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉన్న బస్ స్టేషన్ పై ఆర్టీసీ యాజమాన్యం, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి పరిసరాల పరిశుభ్రత పాటించేలా, బస్సుల



రాకతో దుమ్ము రాకుండా ఉండేలా తారు, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సత్వరి సూచించారు.భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్ పూర్, రాయికల్ గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-



బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్దేశిత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను సైదాపూర్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పైలెట్ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దారులు కనకయ్య, శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నారని విలువైన విద్యుత్ వృధాను అరికట్టేది ఎవరు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఏదో ఒక కాలనీలో పగటి పూట వీధి దీపాలు వెలుగుతున్నాయి అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా బిల్లుల భారం కూడా ఎక్కువవుతుంది. కోట్లలో విద్యుత్ బకాయిలు పేరుకుపోయిన అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతినెల పెద్దపల్లి మున్సిపాలిటీ కి వీధి దీపాలు, మోటర్లు, తదితరాలకు విద్యుత్ వినియోగించినందుకు దాదాపుగా తొమ్మిది లక్షల వరకు కరెంట్ బిల్లు వస్తుంది. విద్యుత్ వృధాను అరికట్టినట్లయితే ఆ భారం తగ్గే అవకాశం ఉంది.ఇప్పటికే మున్సిపాలిటీ నుండి ఒక కోటి డెబ్బై లక్షలకు పైగా విద్యుత్ అధికారులకు బకాయి ఉన్నట్లు సమాచారం. ఉదయం సాయంత్రం లైట్లు ఆన్ ఆఫ్ చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించిన అధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారుల స్పందించి విద్యుత్ వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గుండెపోటుతో మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్ రెడ్డి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు కంకణాల రాజ్ కుమార్ రెడ్డి మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. రాజ్ కుమార్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్, బిఆర్ఎస్ నేత రావుల రాజలింగా రెడ్డి, పారిశ్రామికవేత్త ఉమాపతిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, కార్యదర్శి కామని రవీందర్, సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, తిరునగరి ఆంజనేయ స్వామి, మామిడి రవీందర్, కట్కూరి మల్లారెడ్డి, పరా%శీ%కుశం కిరణ్ కుమార్, కె. సురేష్ బాబు, జి. ధర్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, బిఆర్ఎస్ నేత పోరెడ్డి శంతన్ రెడ్డి, గందె శ్రీనివాస్, అపరాజ ముత్యంరాజు, పోరెడ్డి కిషన్ రెడ్డి, బిజెపి నేత రావుల భాస్కర్ రెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కాగా మృతునికి భార్య, ఒక కుమార్తె కలరు.



## హాకీ క్రీడాకారులకు టీ షర్ట్ ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ హాకీ క్రీడాకారులు పంజాల జగదీష్, చౌడమల్ల రాజు లు టీ షర్ట్ లను అందజేయగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్, హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడిగె తిరుపతి, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు యేముల రవి కుమార్, సాదుల శ్యాం కుమార్, కోచ్ ఎం. విక్రమ్, మాటూరి రాజేష్, సబ్బని విక్రం, వినయ్, సాయి కృష్ణ, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## భారత సాయుధ దళాలకు మా వందనం

**- గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య, కరీంనగర్**



పాక్ ఆక్రమిత కాశ్మీర్, పాకిస్తాన్‌లో ఉగ్ర శిబిరాలపై అత్యంత ఖచ్చితంగా నిర్వహించిన దాడులతో భారతదేశ ప్రజలకు గర్వంగా ఉందని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.దేశాన్ని రక్షించడంలో భారతదేశ సైన్యం చూపిస్తున్న ధైర్యం, నిస్వార్థ సేవకు భారతదేశ ప్రజల పక్షాన మా హృదయపూర్వక అభినందనలు ఉగ్రవాద మూలాలను పూర్తిగా నిర్మూలించే విధంగా మన ప్రభుత్వానికి మన సైనికులకు భారతదేశంలో ఉన్న నూట నలభై కోట్ల మంది ప్రజలు ఈరోజు భారత సైన్యం చేసిన సింధూర్ ఆపరేషన్ కు మద్దతుగా ఉన్నారని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ తో ప్రజల చెంతనే సమస్యల పరిష్కారం

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**సూర్య. ఇల్లంతకుంట.**

ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గ్రామాలకు వెళ్లి పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డా౹క్రర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని రహీంఖాన్ పేట్, వెల్జిపూర్, ఓబుళాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళతానని, ఆయా పథకాల ద్వారా లబ్ధిపొందేలా ప్రజలకు అవగాహన కల్పిస్తానన్నారు. సమస్యలు చెప్పుకోవడం కోసం దూరప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి ఇక నుంచి రావల్సిన అవసరం ఉండదని, తమ



సమస్యలు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా పంపించాలని,వాటిని పరిశీలించిన వెంటనే ఆయా గ్రామాలకు అధికారుల బృందంతో వచ్చి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రహీంఖాన్ పేట్, వెల్జిపూర్, ఓబులాపూర్ గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టి దృష్టికి తీసుకురాగా,సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కారం అయినట్టు చెప్పారు. వెలిజీపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి, చౌడలమ్మా ఆలయంలో బోర్ వెల్ ను, ఓబులాపూర్ గ్రామంలో రెడ్డి సంఘ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, సీఐ మొగిలి,మండల వైద్యాధికారిణి జీవన జ్యోతి,ఎంపీఓ శ్రీనివాస్,ఐకేపీ ఏపీవో కె.వాణిశ్రీ,మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,నాయకులు గుండ వెంకటేశం,కేశవరెడ్డి, వీరేశం, కంకణాల రాంప్రసాద్, ఎం.బాల్ రెడ్డి, పర్శరాములు, స్వామిరెడ్డి, బొజ్జ శ్రీనివాస్,బాలయ్య, ఎడ్ల నితీష్ , కె.ప్రవీణ్ ఎం.శ్రీనివాస్, సోమిరెడ్డి అనిల్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతుల వివాహాలకు చేయూత్


**సూర్య,ముస్తాబాద్**



పేదింటి యువతుల వివాహాలకు చేయూతనందించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రోజున ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామానికి చెందిన సడిమెల వెంకటి సత్తవ కూతురు దేవిక,సడిమెల దేవవ్వ దేవయ్య కూతురు అఖిల, సడిమెల లలిత దేవయ్య కూతురు ల వివాహం కోసం పుస్తే,మెట్టెలు విరాళంగా అందించారు.అనంతరం ఆ మూడు కుటుంబాలకు మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు,చీటీ జితేందర్ రావు,కల్వకుంట్ల ప్రసాద్ రావు,నరేందర్ రావు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా మొరాయిపల్లి మాజీ సర్పంచ్ సడిమెల సుజాత ఎల్లం మాట్లాడుతూ ..పేదరికం కారణంగా వివాహం చేయలేకపోతున్నామని, సహాయం చేసి ఆదుకోవాలని చిట్నేని మాధవి వెంకటేశ్వరరావుని,మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు,చీటీ జితేందర్ రావు,కల్వకుంట్ల ప్రసాద్ రావు,నరేందర్ రావులను కోరడం తో స్పందించి ఆ మూడు కుటుంబాల కూతుర్లకు సహాయం చేయడం జరిగింద న్నారు.రాబోయే రోజులలో కూడా సేవా కార్యక్రమాలు కొన సాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మొర్రాయి పల్లె మాజీ సర్పంచ్ సుజాత ఎల్లం,శ్రీనివాస్ రావు,కిషన్, రాజానర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్

**సూర్య, వేములవాడ:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయ మూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజని బుధవారం సీనియర్ వేములవాడ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) బొడ్డు ప్రశాంత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తికి ఏజిపి బొడ్డు ప్రశాంత్ పూల మొక్క అందించి, శుభాకాం క్షలు తెలిపారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణ లో బుధవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చక్రవర్తి కంటి దవాఖానా అద్వ్యర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కంటి చూపు మందగించిన వారికి తక్కువ ధరలకే కంటి అద్దాలను అందచేశారు. కార్యక్రమం లో వైద్యులు వినయ్ చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన

**- మాజీ ఎమ్మెల్యే సుంకె**

**సూర్య బోయినపల్లి..**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.బోయినిపల్లి మండలం రత్నం పేట గ్రామానికి చెందిన విద్యార్థిని-విద్యార్థులు కల్లేపల్లి చైతన్య ఇంటర్ (984/1000) ఎదురగట్ల శ్రీజ ఇంటర్ ఫస్ట్ ఇయర్ (420/470) ఏడిద సింధుజా ఇంటర్ ఫస్ట్ ఇయర్ (467/470),పదో తరగతిలకల్లేపెలిశరణ్య (563/600),గర్వందుల ఐశ్వర్య (549/600),కనపర్తి భవాన (531/600),కందారపు సాయి శృతి (528/600),కందారపు మన్మిత (520/600),గురిజాల రుచిత (515/600),కేసవేణి లోకేష్ (547/600), ర్యాగల్ల శశాంక్ (535/600),కందారపు రాం చరణ్ (504/600) మార్కులు సాధించిన విద్యార్థిని-విద్యార్థులను శాలువా తో సత్కారించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, వివిధ రంగాలలో రాణించాలనే లక్ష్యం పెట్టుకోవాలి. విద్య ద్వారా మనం నైపుణ్యాలు, జ్ఞానం మరియు వివిధ రంగాల గురించి అవగాహన పెంచుకోవచ్చు.ఉన్నతచదువులు మనకు మంచి భవిష్యత్తును అందిస్తాయనిఅన్నారు.అనంతరం విద్యార్థిని-విద్యార్థులతో కలసి మొక్కలునాటారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జూ, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్,కళ్ళేపెల్లి కృష్ణమూర్తి,మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి,గొండ సుధాకర్,ర్యాగల్ల బాలకిషన్,గురిజాల శ్రీనివాస్,ర్యాగల్ల తిరుపతి, కందరపు వెంకటేష్,కన్నం అక్షయ్,బోరుగని లింగరావు తదితరులు ఉన్నారు.

## 'ఎమ్మెల్యే' ఆన్ వీల్స్ లో రహీంఖాన్ పేట గ్రామస్థుల వినతి

**సూర్య. ఇల్లంతకుంట**



మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని మండలంలోని రహీంఖాన్ పేట లో నిర్వహించగా గ్రామస్థులు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కు పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.ఫీడర్ చానల్ కేనాల్ నిర్మాణం కోసం రూ. 2కోట్లు, గ్రామంలో సిసి రోడ్లు, మురుగు నీటి కాలువ నిర్మాణం కోసం రూ. 50 లక్షలను మంజూరు చేసేలా,డి1 కేనాల్ చిన్న కాలువల నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలోని తాగు నీటి బావి వద్ద విధ్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకై వినతిపత్రం అందజేసినట్లు మాజీ ఉప సర్పంచ్, నాయకులు, గ్రామస్థులు తెలిపారు.

## 7వ తేదీ వచ్చినా రేషన్ బియ్యం రాలే

**- ఎక్కువ ధరకు బియ్యంని మార్కెట్లో కొంటున్న లబ్ధిదారులు**

**- సకాలంలో రేషన్ బియ్యంని చెల్లించాలన్న లబ్ధిదారులు**

**సూర్య,ముస్తాబాద్**




ముస్తాబాద్ మండలంలో పేదలకు రేషన్ బియ్యం పంపిణీలో ఆలస్యం అవుతోంది.ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేస్తుండగా.. ఈనెల 7వ తేదీ వచ్చిన ఇవ్వడం లేదు. వారం రోజులుగా పేదలు రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతున్నామని లబ్ధిదారులు చెబుతున్నారు.ఇప్పటికీ రేషన్ బియ్యం దుకాణాలకు రాకపోవడంతో ఎక్కువ ధరకు మార్కెట్లో కొనాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు.వెంటనే ప్రభుత్వం సకాలంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని మునిరాజుల బోనాల మహొత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు.

## భారత సైన్యం,పిఓకే పరిసర ప్రాంతాల్లోని ప్రజలు క్షేమంగా ఉండాలని బిజెపి పూజలు

**సూర్య,ఇల్లంతకుంట**



భారత సైన్యం,పిఓకే పరిసర ప్రాంతాల్లోని ప్రజలు క్షేమంగా ఉండాలని మండలం లోని జంగారెడ్డిపల్లే లోని శ్రీ రామలింగేశ్వరస్వామీ ఆలయంలో మండల బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మండలం లోని వల్లంపట్ల, ఇల్లంతకుంట గ్రామాల్లో హనుమాన్, వీర బ్రహ్మంగారి దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి కీ ప్రతికారంగా మంగళవారం అర్ధరాత్రి భారత సైనిక దళాలు ఆపరేషన్ సింధూర్ చేపట్టగా ఆపరేషన్ సింధూర్ పేరిట చేపట్టిన చర్య లో 9 ఉగ్రవాద స్థావరాలు విజయవంతంగా ధ్వంసం చేసినట్లు,ఉగ్రవాదులను ఏరి వేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని,అందుకు సైనికులు, పరిసర ప్రాంతాల ప్రజలు క్షేమంగా వుండేలా చూడాలని పూజలు నిర్వహించి మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మండల మాజీ అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, భూత్ అధ్యక్షులు తుమ్మనపెల్లి కమలాకర్ రావు, పిల్లి గోపాల్, జనగాం మాధురి, బిల్లా సతీష్ కుమార్, వనజ, పోచయ్య, గ్రామస్తులు వున్నారు

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**- కలశాలతో వైభవంగా ఊరేగింపు**

**సూర్య,ముస్తాబాద్**




ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలను పురస్కరించుకొని ఆర్యవైషులు శివాలయం నుండి కలశాలతో వైబవంగా ఊరేగింపు నిర్వహించారు.శ్రీ వాసవిమాత బంగారు ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం చేసి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి అష్టభిషేకాలు, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ప్రవేశించిన విదేశీ వలసదారుల పై చర్యలు తీసుకోవాలి

**సూర్య- కోరుట్ల**

కోరుట్లలో పట్టణంలోపలు ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ విదేశీయులను గుర్తించి వారి దేశాలకు పంపించాలని కోరుట్ల పట్టణంలోని ఆర్డిఓ కు బిజెపి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇటీవల పాకిస్తాన్ బంగ్లాదేశ్ నుండి అక్రమంగా ప్రవేశించిన వలసదారులు ఉన్నారన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి వీరి వల్ల భద్రత సమస్యలు భవిష్యత్తులో సామాజిక అవాంఛనీయతలు ఏర్పడే అవకాశం



ఉందన్నారు. కావున రెవెన్యూ డివిజనల్ అధికారి వెంటనే స్పందించి వలసదారులుగా వచ్చి అక్రమంగా నివాసముంటున్న విదేశీయులను గుర్తించి వారి ఆధారిత పత్రములను విచారణ చేసి వారిని చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని వారిని వారి దేశాలకు పంపించవలసినదిగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి ని కోరారు. ఇట్టి విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ,, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, సుదవేని మహేష్ , అధ్యక్షులు ఎర్ర రాజేందర్, ఓల్లోజి నగేష్, సాడిగే మహేష్, కలాల సాయి చందు, మేకల గణేష్, దమ్మ సంతోష్, మండల నాయకులు రాజేందర్ రెడ్డి ప్రశాంత్, రాహుల్ గౌడ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**సూర్య -కోరుట్ల**

ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత గొప్ప ఆద్యాత్మిక గురువు తథాగత గౌతమ బుద్ధిని జన్మదినం వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఈనెల12న మెట్పల్లిలో నిర్వహించనున్న బుద్ధ పూర్ణిమ మహోత్సవమును విజయవంతం చేద్దామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహోత్సవ కరపత్రాలను అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, వుయ్యాల నర్సయ్యలతో పాటు నిర్వహాకులు వివిధ కుల సంఘాల నాయకులతో



కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధ భగవానుని జ్ఞానాన్ని 84 వేల స్థూపాలపై చెక్కించి అనేక శిలశాసనాల ద్వారా వ్యాప్తి చేశారని సమత, ప్రజ్ఞ, కరుణ ద్వారా కామ, క్రోధ, లోభ, అసూయ ద్వేషాలను జయించే సత్యాన్ని గ్రహించిన మౌర్య చక్రవర్తి అశోకుడు, విశ్వజ్ఞాని బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ డు బౌద్ధం స్వీకరించారని స్వేచ్ఛ సమానత్వం సోదరబావంను ప్రభోదించేది బౌద్ధమని భాస్కర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో నవయాన బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షులు దయ్య రఘువీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్ ఎచ్ఎఫ్ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్,అఫీస్ అంబేద్కర్ సంఘాల డివిజన్ అధ్యక్షులు వుయ్యాల శోభన్, మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్ ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ నాయకులు గౌరుమంతుల సత్తయ్య, నీరటి నరేందర్, సామల్ల వేణు, గాలి నరేష్, మారంపల్లి నర్సయ్య, ముత్తయ్య, రాజయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# అకాలవర్షం...తడిసిన దాన్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో పలుచోట్ల బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి పలు కొనుగోలు కేంద్రాలలోని దాన్యం తడిసిపోయింది. జగిత్యాల వ్యవసాయ మార్కెట్లో నిలువ చేసిన



రైతుల వరి ధాన్యం తడిచి ముద్దయింది. జగిత్యాల, చలగల్, మోరపెల్లి, తాటిపెల్లి తదితర గ్రామాల్లో కల్లాలో ఉన్న తడిసిన ధాన్యం రైతులు కుప్పలుగా చేశారు. అకాల వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది అని వ్యవసాయ మార్కెట్ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ పరంగా వెంటనే ఆదుకోవాలని కోరారు. రహదారిపై బైఠాయించి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ నిరసన అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన దాన్యాన్ని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ బుధవారం పరిశీలించారు. నెలలు గడుస్తున్నా వరిధాన్యం కొనుగోలు చేయట్లేదని చల్గల్ శివార్లలో జగిత్యాల నిజామాబాద్ ప్రధాన రహదారిపై రైతులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



## పరిశ్రమల అభివృద్ధి కేంద్రంలో
# రెండు పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాంప్ అనే కేంద్ర ప్రభుత్వ పథకం ప్రపంచ బ్యాంకు మద్దతుతో కూడినదని, ఇది సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగం యొక్క పని తీరును మెరుగు పరిచేందుకు, వేగవంతం చేసేందుకు ఉద్దేశించబడిందని జగిత్యాల జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వై యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా, ఎంఎస్ఎంఈలు మార్కెట్, ఫైనాన్స్, టెక్నాలజీ అప్ గ్రేడేషన్ కు ప్రాప్యతను పొందడానికి సహాయ పడుతుందని వివరించారు. ఈ స్కీం మన రాష్ట్రములో అమలు చేయడానికి ప్రతి జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంస్థ అభివృద్ధి కేంద్రంను ఏర్పాటు చేసి అందులో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 66 అనగా ప్రతి జిల్లాకు మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి గత నెల 11 నాడు నోటిఫికేషన్ జారీ చేయడమైనదన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల10, నోటిఫికేషన్, విద్యార్హతలకు సంబంధించిన వివరాల కొరకు www.nimsme.gov.in /careers వెబ్ సైట్ చూడగలరని పేర్కొన్నారు.

# పశువులకు టీకాలు వేయించాలి

**సూర్య మెట్పల్లి:-**

మండలంలోని చౌలమద్ది గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ మండల పశు




వైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ ఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాదని, ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భ స్రావం వంటివి జరగవని, అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమంను వినియోగించు కొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రమాదేవి, మురళి, ఖాజా, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్, దిలీప్, మోహన్, పాడి రైతులు శేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ ఏర్పాటుకు నిధులు మంజూరు

**- కృతజ్ఞతలు తెలిపిన షాకీర్**

**సూర్య మెట్పల్లి**

పట్టణంలోని టీచర్స్ కాలని లో క్రీడ ప్రాంగణం వద్ద పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కోటి యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయ



కులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నిధుల మంజూరు పత్రాన్ని షాకీర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పన్ను వసూళ్లలో మెట్పల్లి మున్సిపల్ ప్రతిభ కనబర్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్క్ ఏర్పాటు కొరకు నిధులు మంజూరు చేశారని.నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు షాకీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాండ్లు, షేక్ మొహమ్మద్, బత్తుల భరత్, నాయిని సురేష్, ముఖిమ్, తదితరులు పాల్గొన్నారు.

# హరిత హోమ్స్ కాలనీ అధ్యక్షులుగా బైరం హరికిరణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లావుకేంద్రం లోని బీట్ బజార్ సమీపంలో గల హరిత హోమ్స్ కాలనీ ( పల్లి కాంపౌండ్) అసోసియేషన్ అధ్యక్షులుగా బైరం హరికిరణ్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో రెండు



సంవత్సరాల కాల పరిమితికి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సమిండ్ల రాజేష్, ఫైనాన్స్ సెక్రటరీగా కాసం రాజశేఖర్, ఉపాధ్యక్షులు గా బీమనాతిని లక్ష్మణ్, సహా కార్యదర్శిగా దాత్రిక రాజు, గౌరవ అధ్యక్షులుగా నూనె శ్రీనివాస్ లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రాజమల్లయ్య తెలిపారు.గౌరవ సలహాదారులుగా రాజమల్లయ్య, రమేష్ నియమించబ డ్డారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి, కాలనీ లో అన్ని వసతుల కల్పనకై కృషి చేస్తామని , ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని దుంపేటలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం బుదవారం అంగరంగ వైభవంగా జరిగింది.కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భావించే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర మహోత్సవంలో భాగంగా పుణ్యాహవచనం, శ్రీ విష్వక్సేన ఆరాధన, మహా గణపతి పూజ, మాతృక ఆరాధన, మృత్ సంగ్రహణం, అంకురారోహణ వంటి కార్యక్రమాలు పూజరుల నారంబట్ల వామన్ శర్మ, హరి ప్రసాద్, శ్రీధర్ శర్మ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం స్వామి వారి పల్లకి సేవ గ్రామ పుర వీధుల్లో అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.



# భూభారతితో రైతుల కళ్ళలో ఆనందం

## - భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ ధరణి - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య- సుల్తానాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చేపట్టిన భూ భారతి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో భూ భారతి పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, పలు శాఖల అధికారులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మోసపోయిన రైతులను ఆదుకునేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. భూమి



రికార్డులు, రిజిస్ట్రేషన్లు పూర్తి పారదర్శకంగా చేసుకోవచ్చన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కార మార్గాలు ఉంటాయని తెలిపారు. ఎంతోమంది రిటైర్డ్ ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులతో సుదీర్ఘ కాలం పాటు చర్చలు జరిపి భూభారతిని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. సీడ్ వ్యాపారులు రైతులను ప్రలోభాలకు గురి చేస్తూ వారికి అన్యాయం తలపెడుతున్నారని చెప్పారు. రైతులను మోసగిస్తున్న సీడ్ వ్యాపారులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇలాంటి వ్యాపారుల పట్ల గ్రామాల్లో రైతులు, కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్లను ఎమ్మెల్యే విజయరమణ రావు పంపిణీ చేశారు. మండలం లోని కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, దామోదర్ రావు, తహశీల్దార్ రాంచందర్ రావు, ఎక్సైజ్ అధికారులు, రేవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో అవినీతి దందాలపై ఉక్కుపాదం

**-అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి -ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు**
**-మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి -సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం**
**-ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషికం -సింగరేణి ఉద్యోగులకు సిఅండ్ఎండి బలరాం నాయక్ పిలుపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (06.05.2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం




హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన మరియు ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదు దారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషికం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానీయవద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు మరియు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తు చేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కి గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.comకు సమాచారం ఇవ్వాలని సూచించింది.

# కేంద్ర మంత్రి కి వినతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలం లోని కొత్తపల్లి గ్రామం లోని ప్రధాన మైన రైల్వే సమస్యల గూర్చి గ్రామ యువకుడు క్రాంతి లెనిన్ ఢిల్లీ లోని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కి రైల్వే స్టేషన్ లో ప్యాసింజర్ రైళ్ళు నిలుపుదల, 37 నంబర్ గేట్ స్థానం లో కాలినడక వంతెన ఏర్పాటు కోసం సికింద్రాబాద్ జి ఎం కు సిఫారసు పంపాలని కోరారు.



## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

### - నెలరోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు

**సూర్య మంథని**

మంథని పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నెల రోజుల నుండి అంగరంగ వైభవం గా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఆర్యవైశ్యులు, భక్తులుఅధిక



సంఖ్యలో పాల్గొన్నారు. గత నెల రోజులగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించడం విశేషం. ఇందులో భాగంగా బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా దేవాలయంలో ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు మంగళ స్నానం, అమ్మవారి అలంకరణ,, అభిషేకాలు, లలితా పారాయ ణం, వాసవి జీవిత చరిత్ర విశిష్టత, భజనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం భోజన కార్యక్రమాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం మంథని పురవీధుల గుండా వాసవి మాత ఉత్సవ విగ్రహాలతో శోభ యాత్ర లో మహిళా భక్తుల కోలాటాలు, వివిధ సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలుమాసు ప్రభాకర్ తో పాటు నిర్వాహకులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలుమాసు ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ ను సన్మానించిన తులా

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన దుర్గం శ్రావణ్ అనే ఆర్మీ జవాన్ ను గ్రామ మాజీ సర్పంచ్ తులా మనోహర్ రావు శాలువా తో సత్కరించారు. జమ్ము లోని రుక్మటి ప్రాంతంలో ఆర్మీ జనరల్ డ్యూటీ విధులు నిర్వహిస్తూ సెలవు పై గ్రామానికి వచ్చిన శ్రావణ్



ను బుధవారం మాజీ సర్పంచ్ మనోహర్ రావు శాలువాతో సత్కరించి ఆర్మీ విధుల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆహ్వానం

**సూర్య జూలపల్లి**

మండల పరిధిలోని పెద్దాపూర్ ఆదర్శ పాఠశాల జూనియర్ కళా శాలలో ఇంటర్ మొదటి సంవ త్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ యం. డి.




షాదుల్ బుదవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎంపీసీ,బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు 40 అడ్మిషన్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్ లో మే 05 నుండి 20 మే 2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని, సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రవేశ ప్రక్రియ మే 27 నుంచి 31 మే 2025 వరకు పూర్తవుతుందని అన్నారు. సీట్ల కేటాయింపు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో మెరిట్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఉంటుందని, ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్ లు, ఎమ్ సెట్/నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, యానిమేషన్ ఐటీ, బ్యూటీ, వెల్‌నెస్‌లో వృత్తిపరమైన కోర్సులు విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

# ప్రజలు ఇబ్బంది పడకుండా సేవలు అందించాలి

## - గంగాధర మండలంలో సుడిగాలి పర్యటన


## - గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**

ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు సేవలు అందించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. తాసిల్దార్ కార్యాలయ ంలో కులం, ఆదాయ సర్టిఫికెట్ల జారీ, పెండింగ్ మ్యూటిషన్లు, రేషన్ కార్డుల జారీ, భూ సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెల రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులు ఇబ్బంది పడకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుదారులు అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేయాలన్నారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం శిథిలావస్థకు చేరుతుందని ఎమ్మెల్యేకు ప్రజలు వివరించారు. ఏడాది క్రితం నిధులు కేటాయించి భవనానికి మరమ్మతులు




చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్వంత భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు అధికారులు పాదదర్శకంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక తీసుకు వస్తున్న ట్రాక్టర్లను పోలీసు సిబ్బంది పట్టుకుంటున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక తీసుకు వెళ్లే ట్రాక్టర్ల నంబర్లు, లబ్ధిదారుల పేర్లు తీసుకొని. ఇసుక తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధురానగర్ చౌరస్తాలో రోడ్డుపై దుమ్ము పేరుకుపోయి ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సిసి రోడ్డు వేసేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షుడు వోడ్నాల యగ్నేష్, నాయకులు వేముల అంజి, ముద్దం నగేష్, దాతు అంజి, బైరిశెట్టి సంపత్, కర్ర కార్తీక్ రెడ్డి, ఆకుల అంజయ్య, గంగాధర ప్రవీణ్, పెంచాల చందు, తదితరులు పాల్గొన్నారు.



# చిరు ధాన్యాలు తినడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో బుధవారం జీవన్ ఆధార్ సొసైటీ వారి ఆద్వర్యంలో " చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు" నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ హాజరై వారు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు,మినుములు, ఉలవలు, పెసలు, జొన్నలు మొదలగు తృణధాన్యాలను మనమే మన ఇంటిపెరట్లో సాగుచేసుకోవాలని సూచించారు. మన చేళ్ళలో పండించుకున్న చిరుధాన్యాలను మనం అనేక రకాలుగా వండుకొని తినడం వలన మన శరీరానికి శక్తితోపాటు రోగనిరోదక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.రోజులో ఒకపూట చిరుధాన్యాలకు సంబందించిన ఆహార పదార్థాలను తినడం అలవాటు చేసుకుంటే తరచూ పెద్దపెద్ద జబ్బులు రాకుండా ఆరోగ్యంగా వుంటామని తెలియజేసారు. జీవన్ ఆధార్ సొసైటీ ప్రతినిధి సాకూర్భాయి మాట్లాడుతూ మనం నిత్యం తినే ఆహారం వలనే మనకు వివిద రకాల జబ్బులు వస్తున్నాయి వాటినుండి మనల్ని మనం రక్షించుకోవడం కోసం నేటి నుండి ఒకపూట చిరుధాన్యాల ఆహారాన్ని తీసుకొని మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాదిహామి ఫీల్డ్ అసిస్టెంట్ అంజలీ దేవి, జాతీయ ఉపాదిహామి సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫిష్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**



500 మంది మర్చకార మహిళ సంఘ మహిళలు కలిసి కేంద్ర ప్రభుత్వం సహకారంతో 20 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిష్ రెస్టారెంట్ ను మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించినారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పిట్టల రవీందర్,మత్స శాఖ జిల్లా అధ్యక్షులు పిట్టల రవీందర్,మాజీ డిప్యూటీ మేయర్ దుగ్గిల రమేష్ ,మర్చకార శాఖ అధికారులు బొమ్మ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులకు మద్దతుగా హనుమాన్ దేవాలయంలో పూజలు..

**సూర్య రామడుగు**



భారతదేశ సైనికులకు మద్దతుగా విజయం సాధించాలని రామడుగు మండలం రంగ సాయి పల్లి గ్రామంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు.పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో 9 ఉగ్రవాద స్థావరాల పై దాడి చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టినారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలు పెట్టిన యుద్ధం విజయవంతం కావాలని భారత దేశ సైనికులకు ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం కలగకూడదని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కట్ట రవీందర్ మండల నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి రంగసాయి పల్లె గ్రామ బూత్ అధ్యక్షులు మండల శేఖర్ లింగంపల్లి శ్రీనివాస్ సీనియర్ నాయకులు జంగ వెంకట్ రెడ్డిరుద్రారం గ్రామ బూత్ అధ్యక్షులు ఓరుగంటి మహేష్ కోటగిరి ప్రశాంత్ చారి రంగసాయిపల్లి గ్రామ బిజెపి కార్యకర్తలు యామ వెంకటేశం జంగమల్లారెడ్డి యామ వీరేశం గుడ్ల రాజయ్య జంగ లచ్చుమ్మ యమ కనకవ్వ మండల లక్ష్మీరాజవ్వ తదితరులు మహిళలు పాల్గొన్నారు..

## దేవంపల్లిలో గ్రామసభ

**మానకొండూర్**

మండలంలోని దేవంపల్లి గ్రామంలో బుధవారం గ్రామసభ జరిగింది. గ్రామ శివారులోని పాల చెరువులో కొందరు అనుమతి లేకుండా మట్టి తీసుకెళుతున్నారని గ్రామ సభలో గ్రామస్తులు సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ సభ నిర్వహించకుండా మట్టి ఏ విధంగా తరలి వెళ్తుందని అధికారులను ప్రశ్నించారు. దేవంపల్లిలో మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ ఇప్పటికే వెనక్కి వెళ్లిందని గ్రామసభలో గ్రామస్తులు ఆరోపించారు. లలితాపూర్ నుండి దేవంపల్లి వరకు గ్రామంలోని రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటికి మరమ్మతులు వెంటనే చేపించాలని అధికారుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. గ్రామంలోని నాయకులు పార్టీలకు అతీతంగా ఒకతాటిపై ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింగిరెడ్డి సుష్మ, గ్రామ మాజీ సర్పంచ్ గాడి చర్ల కొమరయ్య, టేకుమల్ల ఆంజనేయులు, వరహాల చారి, జీడి శ్యామ్, బండారిపల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.



## పూస్తే మట్టెలు అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లో వాసవి మాత జయంతి పునస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం, మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద యువతి అంజలి అనే అమ్మాయికి తన తండ్రి చనిపోయి తన వివాహం చేసే పరిస్థితి ఎవరూ లేక ఇంట్లో వాళ్ళ అమ్మ కుటుంబాన్ని పోషిస్తూ ఉంది. వారికి వివాహం కోసం మమ్మల్ని సంప్రదించగా వారి యొక్క అవసరాల నిమిత్తం పూస్తే మట్టెలు చీర గాజులు ఇవ్వడం జరిగింది. దాతలు సహకారంతో ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న రమ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



వైశాఖ శుద్ధ దశమి వైశ్యకుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కరీంనగర్లోని ఆర్యవైశ్య వాసవి వృద్ధాశ్రమం నందు జయంతోత్సవ వేడుకలు అధ్యక్షులు చిట్టుమల్ల కొండయ్య -స్వర్ణలత ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహింపబడినవి. వైదిక పౌరహితులు హరిశంకర్ అమ్మవారి జన్మ వృత్తాంతాన్ని తెలియజేస్తూ త్యాగనిరతిని కొనియాడుతూ పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి మహిళలు ఓడిబియ్యాన్ని ,ఫలాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు తోట లక్ష్మణరావు కృష్ణకుమారి ముఖ్య సలహాదారులు పెద్ది లక్ష్మీనారాయణ వసంత, కోశాధికారి గుడిసె రాజేంద్రప్రసాద్, కొమురవెల్లి వెంకటేశం గంగాభవాని, భూపతి చిరంజీవి, జిల్లా అంజయ్య వసంత ,నలుమాచు చంద్రశేఖర్ రాణి, రాధిక శ్రీనివాస్ మరియు 76 మంది వృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



డిగ్రీ ఇంగ్లీష్ పేరుతో 2,4,6 వ సెమిస్టర్ డిగ్రీ విద్యార్థులకు ఉపయోగపడే ఇంగ్లీష్ నోట్స్ బుధవారం శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని వివేకానంద డిగ్రీ, పీజీ కాలేజీ సీనియర్ ఆంగ్ల అధ్యాపకుడు, హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ అందరికి సులభంగా అర్థమయ్యే విధంగా దీనిని రూపొందించడం అభినందనీయం. ఇంగ్లీష్ అంటే భయం వీడి విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడే ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సాగర్ ను అభినందించారు. ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఈ ఇంగ్లీష్ నోట్స్ చదివి మంచి మార్కులు సాధించాలి అని తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ ను కళాశాల కరెస్పాండెంట్ వి. ఆగం రావు,ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఏ సి ఓ బి. సంపత్ కుమార్ ఏవో బి .శ్రవణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, ఓ. ఎస్ .డి. ప్రొఫెసర్ హరికాంత్ అలువాల మహేందర్ పాల్గున్నారు.

## మాజీ ఎంపిటిసికి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పరామర్శ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం ఆర్నకొండ మాజీ ఎంపిటిసి కోమల్ల రాజేశం తండ్రి ఇటీవల మృతి చెందారు. కాగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్థానిక బిఆరెస్ నాయకులతో కలిసి బుధవారం రాజేశం ను పరామర్శించారు. వారి తండ్రి మరణానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్,మండల బిఆరెస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మాచర్ల వినయ్ కుమార్, మామిడి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం అంతం కోసం ప్రధాని తీసుకునే నిర్ణయాలకు సీపీఐ సంపూర్ణ మద్దతు

## - సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి వెల్లడి - ఈనెల 27,28న కరీంనగర్ లో సిపిఐ జిల్లా మహాసభలు

**సూర్య కరీంనగర్**

భారతదేశంలో భారతీయ జనతా పార్టీ రాజకీయ విధానాలు వేరైనప్పటికీ, సిద్ధాంత వైరుధ్యాలు ఉన్నప్పటికీ దేశంలో ఉగ్రవాదాన్ని అంతం చేయడం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే చర్యలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి వెల్లడించారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయని, నాడు భారతదేశం నుండి పాకిస్తాన్ విడిపోయిన సందర్భంలో జమ్మూ కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి కలిగి ఉండేదని, జమ్మూ కాశ్మీర్ సమస్య పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సంస్థలు జమ్మూ కాశ్మీర్ లో ఇటీవల ప్రవేశించి పహేల్గాంలో




అమాయక ప్రజలపై కాల్పులు జరిపి చంపడం దుర్మార్గపు చర్య అని, ఆ ఘటన అనంతరం దేశంలో అంతరంగిక భద్రత సమస్యలు ఉత్పన్నమయ్యాయని, ఉగ్రవాదుల దాడులను నిలువరించడానికి కేంద్ర ప్రభుత్వం భారత సైన్యం సింధూర పేరుతో నిర్వహించే ఆపరేషన్ సిపిఐ స్వాగతిస్తుందని,దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు వచ్చినప్పుడే జమ్మూ కాశ్మీర్ సమస్య తెరమీదికి వస్తుందని, ఉగ్రవాదులు దాడులు నిర్వహిస్తున్నారని కాశ్మీర్ సమస్య పరిష్కరించడానికి ఉగ్రవాదుల దాడులు ఇకముందు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వెంకటస్వామి అన్నారు. ఈనెల 27,28వ తేదీలలో సీపీఐ జిల్లా మహాసభ కరీంనగర్ లో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరవుతున్నారని వెంకటస్వామి తెలిపారు. విలేకరుల సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు,కిన్నెర మల్లవ్వ,ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్,సీపీఐ నగర నాయకులు కొట్టే అంజలి, మాడిశెట్టి అరవింద్,నగునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు


**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం 19వ డివిజన్ విజయపురి కాలనీ హనుమాన్ దేవాలయంలో బిజెపి రాష్ట్ర పార్టీ సూచన మేరకు భారత్ పాకిస్తాన్ పై యుద్ధం గెలవాలని బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాడి బాల్రెడ్డి మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ పహల్ గాం లో ఇటీవల అన్యాయంగా హిందూ ముస్లింలను వేరుచేసి హిందూ పౌరులను చంపినందున భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆపరేషన్ 'సింధూర్' పేరుపైన పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఉగ్రవాదులను మట్టి కల్పిస్తున్నందున యుద్ధం విజయవంతం కావాలని కోరారు. ప్రధాని మోడీ గారికి ఆ శ్రీరామచంద్రులు, హనుమాన్ ఇంకా శక్తిని ఇవ్వాలని కోరారు. అమాయకులను బలి చేస్తున్న ఉగ్రవాదులను ప్రపంచంలో లేకుండా చేయాలని మోడీ గారు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జి పొన్నాల రాములు, బిజెపి సీనియర్ నాయకులు కొంగల రాజిరెడ్డి, బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్, బండ రాకేష్, రవీందర్, టి శంకరాచారి, గోదరి నరేష్, హనుమాన్ దీక్షా పరులు తదితరులు పాల్గొన్నారు.

## జంగపల్లి సిపిఐ నూతన గ్రామ శాఖ ఎన్నిక

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం లో జంగపల్లి గ్రామం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల నాయకులు పిప్పల కనుకయ్య హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ గ్రామన ఎర్రజెండా ఎగురావేయలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునీచ్చారు. అనంతరం సిపిఐ నూతన గ్రామశాఖను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శిగా కోతి సంపత్ సహాయ కార్యదర్శి గా అందె రాజయ్య కోశాధికారిగా కోతి లక్ష్మన్ ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో కోతి మహేష్ కర్రే చంద్రారెడ్డి అనవేణి సంపత్ కోతి మల్లయ్య కోతి శంకరి బొజ్జ రాజయ్య బొజ్జ శ్రీనివాస్ వరుకోలు నర్సయ్య పేరోజు సుమన్ హనుమండ్ల చెంద్రయ్య అలు వాలా జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య గంగాధర**



రామడుగు మండలం మోతే వాగు నుండి గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను కురిక్యాలలో పట్టుకున్నట్లు గంగాధర ఎస్ ఏచ్ వో స్వాతి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా తో సంబంధం ఉన్న నలుగురిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మున్నూరు కాపులు సామాజికంగా రాణించాలి

### - రాజకీయంగా మున్నూరు కాపులు ఎదగాలి

### - డాక్టర్ వినయ్ కుమార్

**సూర్య రామడుగు**



రాష్ట్రంలోని మున్నూరు కాపులంతా సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా రాణించాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల నాయకులు డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలంలోని వరలక్ష్మి గార్డెన్ లో బుధవారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ పటేల్ మున్నూరు కాపులను ఉద్దేశించి మాట్లాడుతూ కాపులు రాష్ట్రంలో సంఘటితంగా ఉంటూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు మున్నూరు కాపుల సంఖ్య రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నందున మున్నూరు కాపులు సంఘటితం కావాలని సూచించారు. మున్నూరు కాపులు నిరుపేదల విద్యార్థుల కోసం వసతి గృహాలు ఏర్పాటు చేసుకుని వారికి ఉన్నత విద్యను అందించాలని తీర్మానించుకున్నారు.. ఓసీల నుండి బీసీలుగా మార్చేందుకు ఎన్నో ఏళ్ళు కృషి ఫలించిందని మున్నూరు కాపులు బీసీలుగా ఉండటం గొప్ప విషయంగా కొనియాడారు.. మున్నూరుకాపులలో కూడా పేదరికం అనుభవిస్తున్న వారికి సంక్షేమ ఫలాలు అందేందుకై బీసీలుగా మారడం ఒక మంచి శుభ పరిమాణమని సూచించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి దాదాపు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో భోజన సౌకర్యాలు వసతులు ఏర్పాటు చేసి మున్నూరు కాపు సంఘ భవనానికి 10 లక్షల రూపాయలను ప్రకటించిన పూదారి శ్రీనివాస్ పటేల్ కు మున్నూరు కాపు పటేల్ సంఘం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లా హరిశంకర్ పటేల్ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుల అంజనీ ప్రసాద్ పటేల్ దేశరాజ్ పల్లి మాజీ సర్పంచ్ కోల రమేష్ పటేల్ మద్దపల్లి శ్రీనివాస్ పటేల్ తోట కృష్ణ పటేల్ సైన్ల నర్సింగం పటేల్. జంగిలి రాజమౌళి పటేల్ కర్ణాకర్ పటేల్. రామకృష్ణ పటేల్ రత్నాకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు జరిపిన మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**



ఉగ్ర స్రావరాలపై బుధవారం ఉదయం భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ విజయవం తమైన సందర్భ ంగా భారతీయ సైనికుల త్రివిధ దలాల సైనికుల యోగక్షేమం కోసం శ్రీ హరిహర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రత్యేక పూజలు జరిపినారు. ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం

### – బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

**సూర్య కరీంనగర్**



పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని , భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు "ఆపరేషన్ సింధూర్ "తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని , ఉగ్రముకల పీచమని చేల భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తున్నామని , ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని , ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. " ఆపరేషన్ సింధూర్" పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు , ప్రార్థనలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్,చిట్టిబాబు, మాసం గణేష్,మధు, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్,నిఖిల్, మరియు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో ఉన్న పాకిస్తానీయులను

## ఈ రాష్ట్రం నుండి పంపించాలి

**సూర్య, వీణవంక**



పహేల్గాం తీవ్రవాదులు భారతీయులను విచక్షణారహితంగా కాల్పులు జరిపి ప్రాణాలు బలికున్న సంగతి అందరికి తెలిసిందే. ఉగ్రవాదుల చర్యతో భారత ప్రభుత్వం భారత దేశంలో ఉన్న పాకిస్తానీ వీసా లను దేశంలో రద్దుచేసి వారి దేశానికి వెళ్లవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయగా తెలంగాణలో ఉన్న పాకిస్థానీలను ఈ రాష్ట్రం నుండి పంపించాలని బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో వీణవంక మండల బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆద్వర్యంలో బిజెపి నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాని జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, పహల్గాంలో జరిగిన దారుణ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపిందని, ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుందని అన్నారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన, తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని, అవసరమైన విధంగా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, ముత్యాల రవీందర్, దాసరి భాస్కర్, ఉడుత కుమార్, శ్రీనివాస్ రెడ్డి, దేవాల్ రెడ్డి, అశోక్, సిలివేరు రాజు, పోతుల సురేష్, కొండల్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా కోర్టు కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ లో అదనపు జిల్లా కోర్టు కోసం హుజురాబాద్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్ అధ్వర్యంలో బుధవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వెళ్లి ఆయనను సన్మానించారు. అనంతరం వినతి పత్రం అందజేయగా కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించి హైకోర్టు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే హుజురాబాద్ బార్ అసోసియేషన్ ను సందర్శిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాది నల్ల భూమిరెడ్డి, న్యాయవాది వంశీ కృష్ణ పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి.

**- ప్రతిరోజు 6 నుండి 8 లారీల ధాన్యాన్ని తరలించాలి - అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి.**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని, అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని , ఎక్కడ హమాలీల , రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొను గోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ఈ పర్యటనలో కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు, డిప్యూటీ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, ఆర్ ఐ నిహారిక,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదనను, వాస్తవ పరిస్థితిని తెలంగాణ ప్రజలు గమనించాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు**

**సూర్య-గోదావరిఖని:**



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగులు బడ్జెట్?తో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ఆవిర్భవింప చేయడం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ పదేండ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్– ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం బుధవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటవ డివిజన్ ఆబాది రామగుండంలో ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులు రూ.6.00 లక్షలతో ఆర్ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు, రూ.14.00 లక్షలతో వైకుంఠధామం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ తో కలిసి శంఖుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పులకు నేడు తమ ప్రభుత్వం రోజుకు రూ.500 కోట్ల వడ్డీ కడుతుందని తెలిపారు. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కొంటూ.. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని వివరించారు. దళారుల పాలైన తెలంగాణను దారిలో పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ముఖ్యమంత్రి ఉన్నది ఉన్నట్టుగా కుండబద్దను కొట్టి చెప్పారని, రాష్ట్రాన్ని దివాలా తీసేలా బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ పాలన చేశారనే విషయాన్ని ముఖ్యమంత్రి చెప్పడానికి ప్రయత్నించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మాటల్లో ఆయన ఆవేదనను, వాస్తవ పరిస్థితిని తెలంగాణ ప్రజలు గ్రహించాలని వేణుగోపాల్ రావు కోరారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నగరాన్ని అందమైన నగరంగా రూపొందించడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్ రావు, పొరుగు నియోజకవర్గాల ఎమ్మెల్యేల సహకారంతో రామగుండంలో విద్యుత్ ప్లాంట్ తో పాటు రూ.45 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్ట్ లను తీసుకురావడం జరిగిందని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కాసం షాపింగ్ మాల్ లో అనసూయ సందడి

**సూర్య సిరిసిల్ల టౌన్**

హైదరాబాద్ లాంటి మహా నగరాలకు దీటుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కూడా కొత్త షాపింగ్ మాల్స్ ఏర్పడుతున్నాయి.ఈ తరహాలో నూతనంగా సిరిసిల్లకు కాసం ఫ్యాషన్ ముందుకు వచ్చింది. ప్రముఖ సినీనటి,టీవీ యాంకర్ అనసూయ భరద్వాజ్ చేతుల మీదుగా కాసం ఫ్యాషన్ బుధవారం రోజున ప్రారంభం జరిగింది. మహా నగరాలకు దీటుగా సిరిసిల్ల పట్టణంలో కాసం ఫ్యాషన్స్ 17వ స్టోర్ ను సినీ నటి,యాంకర్ అనసూయ భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నటి అనసూయ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీలతో కాసం ఫ్యాషన్స్ పేరుగాంచిందని అన్నారు.ఈ స్టోర్ ను సిరిసిల్లలో తాను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు.ఈ సందర్భంగా అనసూయ మాల్ లోని లేడీస్, జెంట్స్,కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు.సిరిసిల్ల చుట్టు పక్కల ప్రాంత వాసులు షాపింగ్ ను కాసం ఫ్యాషన్స్ లో చేయాలని అన్నారు.షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ,కాసం మల్లికార్జున్,కాసం కేదారినాథ్,కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 4 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో 17 వ స్టోర్స్ ప్రారంభించాం అని అన్నారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాసం ఫణి,కాసం సాయి కృష్ణ, యాంసాని ప్రవీణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి యాంకర్ అనసూయను చూడ డానికి ఉదయం నుండి అభిమానుల ు,యువతి, యువకులు బారులు తీరారు.యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. అనసూయ పాటపై వేసిన స్టెప్స్ అందర్నీ అలరిం చాయి. కార్యక్రమంలో పుల్లూరు అరుణ్ కుమార్,వరుణ్ తో పాటు పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.








# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**- అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**

ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు బుధవారం మల్యాల మండలం ముత్యంపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని అన్నారు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యం సైతం కొనుగోలుకు తీసుకోవాలని తెలిపారు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోల్ల వేగవంతం చేసి, ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి.ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే, సంబంధిత శాఖ అధికారులు, లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, మరియు కాంగ్రెస్ నాయకులు, గ్రామ రైతులు తదితరులుపాల్గొన్నారు .

# డంపుయార్డు ప్రక్షాలనకు నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు

**- కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డంపుయార్డును ప్రక్షాలన చేసేందుకు నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నట్లు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. కరీంనగర్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల నగరపాలక సంస్థ చెత్త డంపింగ్ యార్డును అధికారులతో కలిసి సందర్శించారు. డంపింగ్ యార్డు ప్రస్తుత పరిస్థితిని తనిఖీ చేసి పరిశీలించారు. డంపు యార్డు ప్రక్షాలనలో బాగంగా గతంలో ఏర్పాటు చేసిన బయోమైనింగ్ ప్రక్రియతో పాటు స్థానికంగా ఉన్న డీఆర్ సీసీ సెంటర్ ను తనిఖీ చేశారు. బయోమైనింగ్ ప్రాసెస్ పై అధికారులకు, ఏజెన్సీ కాంటాక్టర్ కు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. డంపు యార్డుకు వస్తున్న చెత్తను తగ్గించేందుకు తీస్కోవల్సిన చర్యల పై అధికారులు, సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ సంజీవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ లో ప్రమాద కరంగా కరెంటు స్థంభం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతి అవరణలో విద్యుత్ స్తంభం ప్రమాద కరంగా మారింది.స్థంబం మొదలులో పెద్ద రంధ్రం ఏర్పడి తుప్పు పట్టి ఉంది. గాలి అధికంగా వీస్తున్నప్పుడు స్థంభం ఎటు వైపు కూలుతుందో నని సమీప ప్రజలు ఆందోళన కు గురి అవుతున్నారు.విద్యుత్ అదికారులకు ఎన్ని సార్లు విన్నవించినా చోద్యం చుస్తునారే తప్ప మరమత్తు చేయడం లేదని, ఉన్నతా ధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ప్రజల ముందు ఉంచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి బీఆర్ఎస్ పార్టీలు కట్ ఎడిట్ చేసి దుష్ప్రచారానికి పాల్పడుతున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆది శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ బండి సంజయ్, కేటీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ పరిపాలన కాలంలో రాష్ట్ర పరిస్థితి బాహార్ శర్వాణి అందర్ పరేషాని అన్న చందంగా ఉండేదని చురకలంటించారు. ధనిక రాష్ట్రమని చెబుతూ ఆ నలుగురు దుబారా ఖర్చులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి బీ టీం గా వ్యవహరిస్తున్న బిజెపి, ఆ పార్టీ ఎంపీ బండి సంజయ్ కూడా తెలంగాణ ధనిక రాష్ట్రం అంటూ గొప్పలు పోయారని వ్యాఖ్యానించారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ పాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఆడంబరాలకు పోకుండా ప్రతిరోజు 18 గంటల పాటు పనిచేస్తూ రాష్ట్రాన్ని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకుంటూ,ఆదాయం పెంపొందించే



మార్గాలకు అడ్డుపడుతున్నాయని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో లేని నెమళ్లను, ఏనుగులను గ్రాఫిక్స్ ద్వారా సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బండి సంజయ్ కేంద్రం ద్వారా రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారని ప్రశ్నించారు. గత బడ్జెట్లో రాష్ట్రానికి దక్కింది గుండు సున్నా, గాడిద గుడ్డేనని వ్యాఖ్యానించారు. దమ్ముంటే బండి సంజయ్ కేంద్రం ద్వారా రాష్ట్రానికి నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు. బీసీ కుల గణన ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్న ఆది శ్రీనివాస్, కేంద్రం కూడా చేయబోయేది కులగణనేనన్నారు.

**- రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటాం**

రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ,అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆది శ్రీనివాస్ వెల్లడించా రు.బిఆర్ఎస్ హయంలో 2021-22 సంవత్సరం లో ఆరు మే వరకు 1215 మెట్రిక్ టన్నులు, 2022-23 లో మే 6 వరకు 32915 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, ప్రజా ప్రభుత్వంలో 2023-24 ఆరు మే వరకు 91560 మెట్రిక్ టన్నుల ధాన్యం,2024 ఇప్పటి మే 6 వరకు 112405 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని గణాంకాలతో వివరించారు. స్థానిక ఎంపీ, బిజెపి నాయకులు బండి సంజయ్ రైతుల ధాన్యం ఎప్పుడు కొంటారంటూ ఎల్లారెడ్డిపేట మండలంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఖండించారు. సన్నబియ్యానికి 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని మండల పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో పెద్దపెల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మక్కన్ సింగ్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్కన్ సింగ్ మాట్లాడుతూ జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని, తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం



కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి,గండు సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దాన్నాయక్ దామోదర్ రావు, ఆరె సంతోష్,పట్టణ మండల పార్టీ అధ్యక్షులు,భూషణవేనా సురేష్ గౌడ్, కదర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చీలిక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజవేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు ఆయుధం..

## - ఎమ్మెల్యే విజయరమణ రావు

**సూర్య, ఎలిగేడు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రైతులకు ఆయుధం వంటి దని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అర్జీలు సమర్పించే ఒడుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేక మంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుం దని పేర్కొన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లకు రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 59.62కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. రాష్ట్రం లో అత్యధికంగా సన్నవడ్లు పండించి ఎక్కువ బోనస్ పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు దక్కిందన్నారు. ప్రస్తుత యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని చెప్పారు. సీడ్ కంపెనీల యాజమాన్యాలు



రైతులకు మద్దతు ధర చెల్లించకుండా మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్వింటా లకు రూ.2900లు ఇవ్వకుండా సీడ్ కంపెనీలు ఇబ్బందులకు గురి చేస్తే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిద న్నారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలోరైతు లు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె కూలింది...ఆదుకోండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ శివారం నగర్ లో బూర నారాయణ గుడిసె కూలిపోయింది.గత నాలుగు రోజుల క్రితం వచ్చిన గాలి దుమారానికి రేకులు ఎగిరిపోగా గుడిసె కూలిపోయింది. దీంతో ఆయన తీవ్రంగా నష్టపోయారు. తన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మరియు స్థానిక అధికారులను కోరుతున్నారు.

# జేఎన్టీయూ లో ప్రారంభమైన సాంకేతిక పండుగ

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక పండుగ ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఫెస్ట్ ను కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కళాశాలకు చెందిన ఆరు బ్రాంచ్ ల విద్యార్థులు టెక్నికల్ ఫెస్టివల్ భాగంగా పలు ఆకర్షణీయమైన ప్రాజెక్టులను తయారు చేశారు. దీనికి తోడు ఎంటర్టైన్మెంట్ కు నాన్ టెక్నికల్ ఫెస్ట్ క్రింద పలు ఆటలు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, ఉద్యోగులు తిలకించారు. సాయంత్రం తృతీయ సంవత్సరం విద్యార్థుల ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పైనుండి పడి గీతా కార్మికునికి గాయాలు

**సూర్య, మంథని**



మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన వంగల శంకర్ గౌడ్ తాటి చెట్టు పైనుండి క్రిందపడి గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. శంకర్ గౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి అనుకోకుండా మోకు జారి కిందపడడంతో కాలు, చెయ్యి, తల, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించారు.

# ద్విచక్ర వాహనదారులు భద్రత కోసం హెల్మెట్ ధరించడం చాలా ముఖ్యం

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



వాహనదారుల భద్రత కోసం బైక్, స్కూటర్ను నడుపుతున్నప్పుడు హెల్మెట్ను ధరించడం చాలా ముఖ్యమని, ఇది ప్రమాదం జరిగిన సందర్భంలో తలకి గాయాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో భాగంగా రామగుండం ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్మెట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్ ఠాగూర్ హాజరై మాట్లాడుతూ శరీరంలోని అత్యంత బలహీనమైన భాగమైన తలకు కీలకమైన రక్షణను హెల్మెట్ అందిస్తుందని వివరించారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో తలకు తగిలే గాయాలు, స్కల్ ఫ్రాక్చర్లు, మెదడు నష్టం వంటి తీవ్రమైన ప్రమాదాల నుండి హెల్మెట్ రక్షిస్తుందని చెప్పారు. లాంగ్ రైడ్ల సమయంలో సూర్యుడు, వర్షం, చల్లని వంటి కఠినమైన వాతావరణ పరిస్థితుల నుండి ముఖంను హెల్మెట్ రక్షిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి జాన్ నరసింహా, ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ ప్రైవేట్ పాఠశాల అధ్యక్షుడు పిఎస్.అమరేందర్, బి.రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్సై హరి శేఖర్, సంతోష్ కుమార్, రామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ వాసులను వెనక్కి పంపాలి..

**సూర్య, మెట్‌పల్లి:-**
మెట్‌పల్లి డివిజన్ వ్యాప్తంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం కు చెందిన వారు అక్రమంగా నివసిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయని, విదేశీయులను పట్టుకొని స్వస్థలాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ శ్రేణులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాస్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల బంగ్లాదేశ్, పాకిస్తాన్, మయన్మార్ నుంచి అక్రమంగా ప్రవేశించిన వలసదారులు పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా పలు గ్రామాల్లో అక్రమంగా నివసిస్తున్నట్లు ప్రజల్లో అనుమానాలు



ఉన్నాయన్నారు. విదేశీయులతో భద్రత సమస్యలు ఉత్పన్నమవుతాయని, భవిష్యత్తులో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఉన్నతాధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా గుర్తించాలని పేర్కొన్నారు.అక్రమంగా నివాసముంటున్న విదేశీయులను గుర్తించి వారి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, తోకల సత్యనారాయణ, విహెచ్ పీ నాయకులు మఠ్ఠి భాస్కర్, పోహార్ తుకారాం, బిజెపి నాయకులు సుంకే అశోక్, బొడ్ల నాగేష్, సుంకేట విజయ్, బొడ్ల ఆనంద్, లోలపు అనిల్, బొడ్ల నరేష్, సీహెచ్ సత్యనారాయణ గౌడ్, తొగిటి రమేష్, బత్తుల శ్రీనివాస్, కొయ్యల లక్ష్మణ్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, తప్పెట రజిని, దండికే నరసయ్య, ముక్క నరేష్, పుప్పాల భానుమూర్తి, కటకం వేణు, తునికి వేణుగోపాల్, తల్లోజి భాస్కర్, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివిధ దళాలకు అభినందనలు

**సూర్య, సారంగాపూర్**



గత రాత్రి పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని తీవ్రవాద కేంద్రాల లక్ష్యంగా భారత త్రివిధ దళాలు జరిపిన దాడిని అభినందిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహాల్గంలో తీవ్రవాదులు ఆర్మీ వేషధారణ వచ్చి హిందువులను హత మార్చడం హేయమైన చర్య అన్నారు. భారత ఆర్మీ తో పాటు త్రివిధ దళాల చాకచక్యంగా గత రాత్రి తీవ్రవాద కేంద్రాల లక్ష్యంగా చేసుకొని తీవ్రవాద స్థావరాలను అంతమొందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

**సూర్య,రాయికల్**



ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ కళాశాలలో చేరి మంచి విద్యను అభ్యసించాలని కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించా రు.మండలంలోని రామారావు పల్లె గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయికల్ పక్షాన క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో మంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని,ఉత్తమ విద్య అందించడంలో భాగస్వాములు అవుతున్నారని, ప్రభుత్వ కళాశాలలోని చేరి మంచి పౌరులుగా ఎదగాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లపు.తిరుమల్,.. కళాశాల అధ్యాపకులు చౌదారపు.శ్రీనివాస్ రాజేశ్వర్లు పాల్గొన్నారు..

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్.**

**సూర్య, రామడుగు**



పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు.దేశ సైనికులకుదేశ ప్రజలకు ఎటువంటి హాని జరుగకుండా రామడుగు మండలం కోరుటపల్లి హనుమాన్ ఆలయంలో బుధవారంగ్రామస్థులతో కలిసి బిజెపి మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పహలగం లో దాడికి పాకిస్తానీ ఉగ్ర మూకలకు భారతదేశ దెబ్బ ఇండియన్ ఆర్మీ చూపించారని ఎం చేయలేని దిక్కుతోచని స్థితిలో పాకిస్తానీలు ఉన్నారని అన్నారు. ఇండియన్ ఆర్మీ విజయవంతం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్ మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్ మామిడిపల్లి రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## 46 మందికి ఉచిత విద్య అందిస్తున్న సదిశ ఫౌండేషన్

**సూర్య, చొప్పదండి**

సదిశ ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా 3 రాష్ట్రాల్లోని ఆరు జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి ఉచిత విద్య అందిస్తున్న సంగతి తెలిసిందే.ప్రతి సంవత్సరం ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రముఖ కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ రెండు సంవత్సరాల చదువుకు అయ్యే ఫీజు,హాస్టల్ వసతి ని పూర్తిగా ఉచితంగా అందచేయటం జరుగుతుందని ఫౌండేషన్ ఛైర్మన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా సదిశ మాథ్స్ టాలెంట్ టెస్ట్ 2024 నవంబర్ లో నిర్వహించిన పరీక్షల్లో కరీంనగర్,వరంగల్, ఖమ్మం జోన్ లో ప్రథమ స్థానం లో నిలిచిన 46 మంది విద్యార్థులను ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ కళాశాలలో చేర్పించామని వారు తెలిపారు. కార్యక్రమం లో సదిశ ఫౌండేషన్ ఛైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రవీణ్ ,జోన్ ఇంచార్జి లు పవన్ , రవి , నరేంద్ర సింహా, సతీష్ తెలిపారు.ప్రతిభ గలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్నందుకు పిల్లల తల్లిదండ్రులు సదిశ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు

**సూర్య, మల్యాల**

పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలైన యుద్ధం విజయవంతం కావాలని, బిజెపి నాయకులు బుధవారం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి మన సైనికులకు, దేశ ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకూడదని. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని. పాకిస్తాన్ కి బుద్ధి చెప్పే విధంగా ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ ముందడుగు వేసిన తీరు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశంమాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్ యాగండ్ల లక్ష్మీనారాయణ. కోను శ్రీనివాస్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. పొన్నం సాయికుమార్. సామ మైపాల్. మల్లేశం యాదవ్. హరీష్. ఆనందం. సంతోష్. గంగాధర్. శ్రీధర్ గౌడ్. హర్షవర్ధన్. గౌతమ్. సాయి. నీలం రవి. పరశురాములు. తదితరులు పాల్గొన్నారు.



## మండల పి హెచ్ సి ని సందర్శించిన వ్యాధి నిరోధక టీకాల అధికారి

**సూర్య - కథలాపూర్**



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలని, రోగులతో మర్యాద పాటించి, ఆరోగ్య సూత్రాలు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలను, హాస్పిటల్ గదులను పరిశీలించి, రిజిస్టర్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పి హెచ్ సి వైద్యురాలు సింధూజ, హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, ఎన్ సి డి సూపర్ వైజర్ లు మురళి,శ్రీనివాస్, వైద్య - ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మిత్ర హెచ్ పి పెట్రోల్ బంక్ లో ఉచితంగా మజ్జిగ పంపిణీ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని హిందూస్థాన్ పెట్రోలియం బంక్లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు బుధవారం బంక్ నిర్వాహకులు చలిగంటి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రతీ రోజూ మధ్యాహ్నం నుండి కష్టమర్లకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామని అన్నారు. మా హిందూస్థాన్ పెట్రోలియం బంక్ లో ప్రతీ రూ:వంద రూపాయల పెట్రోల్, డీజిల్ కొనుగోలు పై హెచ్ పి పే ద్వారా కంపనీ రూ: రెండు రూపాయల క్యాష్ బ్యాక్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశం ఉద్రిక్తం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని ఏబీ కన్వెన్షన్ హాల్ లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల విభేదాలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథ న్ పెరుమాళ్ సాక్షిగా జరిగిన ఈ గొడవలో కార్యకర్తలు ఒక దశలో కొట్టుకోవడానికి ప్రయత్నించారు. సమావేశంలో కోరుట్లకు చెందిన జువ్వాడి నర్సింగరావు వర్గం సుజిత్ రావు వర్గం మధ్య రసాభస జరగడం గొడవకు కారణమైంది. కోరుట్ల నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ల నియామకం పై అసంతృప్తి వ్యక్తం చేసిన నర్సింగరావు వర్గం మెట్పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోవర్ధన్ స్టేజిపై కూర్చోవడంతో వివాదం చెలరేగింది. బి ఆర్ ఎస్ పార్టీ నుండి వచ్చిన వ్యక్తికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఎలా కట్టబెడతారని నిలదీయడం గొడవకు దారి తీసింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జోక్యంతో వివాదం సద్దుమనిగింది.సమావేశంలో నుండి సుజిత్ రావు వర్గీయులు వెళ్లిపోయారు.



## రిటైర్డ్ ఆర్మీ మల్లేష్ యాదవ్ కు సన్మానం

**సూర్య, కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ మల్లేష్ యాదవ్ నికేరళ గ్రౌండ్ వాకర్స్ బుధవారం ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అన్నం అనిల్ మాట్లాడుతూ పదిహేడు సంవత్సరాలు దేశం కోసం అహర్నిశలు కష్టపడి దేశం కోసం ప్రాణాలైనా అర్పించడానికి సిద్ధంగా ఆర్మీలో చేరి ఇప్పుడు రిటైర్ అయినా మల్లేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ వాకర్స్ తరుపున ఘనంగా సన్మానం చేశామన్నారు.ఈ కార్యక్రమం లో వాకర్స్ అధ్యక్షుడు గుండేటి రాజశేఖర్, చింత కింది శేఖర్,బట్టు సునీల్, ఆడెపు వెంకన్న, కరణ్ సింగ్, గిన్నెల విద్యా సాగర్, ఎక్కాల్ దేవి రవి, రఘు, గుండేటి ఆనంద్, ప్రవీణ్, శంకర్, రమేష్, కోనేటి వెంకటేష్, కొత్తరాజు, గిరిధర్, వాకర్స్ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయం లో విశేష పూజలు, అభిషేకాలు, మహిళలు ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి సంఘం నాయకులు , సభ్యులు, మహిళామణులు అందరూ పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం దాత ఇరుకుల్ల భాగ్యలక్ష్మి - వెంకటేశ్వర్లు దంపతుల సహకారం తో అన్నప్రసాద వితరణ చేసారు. వీరికి ఆర్యవైశ్య మండల సంఘం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, మల్యాల**



మల్యాల మండలం రామన్న పేట గ్రామానికి చెందిన కొత్తకొండ నడిపి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్యాల సింగల్ విండో ఛైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి రెడ్డి యువజన జిల్లా అధ్యక్షులుముత్యం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి నేరెళ్ల సతీష్ రెడ్డి శనిగారపు తిరుపతి తాళ్ల హరినాథ్ కొండబత్తిని అనిల్ నక్క అనిల్ కనకట్ల జలంధర్ కిషన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు

## - ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికారుల నిర్లక్ష్యం

**సూర్య, వీణవంక:**
కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టా రాజ్యాంగ ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేస్తున్నారని, గ్రామసభలు ఏర్పాటు చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని, మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రజల నుండి నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ, ప్రత్యేక అధికారి ఎంపిడిఓ, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం నియమ, నిబంధనల ప్రకారం అర్హులుగా గుర్తించిన ఎంపిడిఓ అధికారాన్ని




దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా పారదర్శకంగా నిర్ధారణ చేయవలసిన ఒక అధికారి నిర్లక్ష్యంగా లబ్ధిదారులను గుర్తించడం సిగ్గుచేటు అని అన్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీ లకు ప్రతినిధిగా రామకృష్ణాపూర్ గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఉంటూ ఇలా నిర్లక్ష్యంగా ప్రభుత్వ నియమ, నిబంధనలను తుంగలో తొక్కుతూ లబ్ధిదారులను గుర్తించడంలో ఆంతర్యం ఏంటి అని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించి నిజమైన ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎంపిడిఓ కి చరవాణి ద్వారా ఫోన్ చేసి మాట్లాడితే నేను నియమ, నిబంధనల ప్రకారమే ప్రభుత్వం చెప్పిన సూచనల పాటించాను అంటూ లబ్ధిదారులను ఎంపిక చేశామని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ ఉన్నత అధికారులను సంప్రదించుకోమని హేళన చేసిన అధికారిపై సమగ్ర విచారణ జరిపి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం వారిని ఎంపిక చేయవచ్చా లేదా సమగ్ర విచారణ చేసి తప్పుడుగా లబ్ధిదారులను గుర్తించిన ఉన్నత అధికారి ఎంపిడిఓ పై చట్టపర, శాఖపర చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాదు మొదటి లిస్టులో ఎల్ 1 మాత్రమే ప్రకటించకుండా ఎల్ 3 ని కూడా ప్రకటించిన అధికారి పని తీరును మీరే పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## నిబంధనలు లేకుండా రుణాలు మంజూరు చేయాలి

### - రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

### - మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**సూర్య, గంభీరావుపేట**




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజే యాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో చంద్రం మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందా లంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జై తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## నేత్రదానం చేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు రాజగోపాల్

**సూర్య, ఓదెల**
నాంసానిపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజగోపాల్ (విశ్రాంత ఉపాధ్యాయుడు) ప్రమాదానికి గురి కాగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో , వి ఎల్ పి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియా లు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు భార్య మహాలక్ష్మి ,కుమారులు నాగరాజు, రూపేష్ కూతురు సోనీనేత్ర సేకరణ చేసిన సతీష్ కు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ వేణు,క్యాతం మల్లేశం, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ,క్యాతం వెంకటేశ్వర్లు,అల్లం సతీష్,బైరి వినోద్, మేరుగు సారంగం,బి.సంతోష్ పాల్గొని దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సమాజ హితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి,ముఖ్య సలహాదారులు నూక రమేష్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## కార్మికుల పథకం యజమానుల పథకంగా మారింది... మూసం రమేష్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న మహిళా సంఘాల చీరలకు సంబంధించి వార్పిన్ కార్మికులకు పనికి తగ్గ వేతనం నిర్ణయించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పాలిస్టర్ యజమానుల సంఘం ముందు ధర్నా చేపట్టారు. పాలిస్టర్ వార్పిన్ వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం వద్ద ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మూశం రమేష్ మాట్లాడుతూ యజమానులు వార్పిన్ కార్మికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. వార్పింగ్ కార్మికులకు గత బతుకమ్మ చీరల పనికంటే రెండింతలు పని భారం పెరిగిందని పనికి తగ్గ వేతనం ఇవ్వడానికి యజమానులు ముందుకు రావడం లేదన్నారు.యజమాల వైఖరి నిరసిస్తూ నిన్నటి నుండి కార్మికులు సమ్మెబాట పట్టడం జరిగిందన్నారు.కార్మికుల కూలీ నిర్ణయం చేయవలసిన అధికారులు యజమానులకు అప్పు చెప్పడం వల్ల ఈ సమస్య తలెత్తిందని,జౌళి శాఖ అధికారులు కార్మికులను పట్టించుకోవడం లేద న్నారు.కార్మికుల కోసం ప్రవేశపెట్టిన పథకం యజమానుల పథకంగా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు ఆలోచించి వైపని కార్మికులకు సరైన కూలీ నిర్ణయించి సమస్యలు పరిష్కరించాలని మూషం రమేష్ డిమాండ్ చేశారు.అధికారుల వైఖరిని నిరసిస్తూ నేడు కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, యూనియన్ అధ్యక్షులు సిరిమల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం పై గ్రామస్థుల సంబరాలు

**సూర్య, ధర్మారం**



పహల్గామ్ ఉగ్ర ఘటనకు ప్రతిదాడిగా ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ పై అర్ధరాత్రి భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ భారతీయులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులు, యువకులు టపాసులు కాల్చి, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి..

**సూర్య, రామడుగు**
రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం.శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యంలో స్వతంత్ర కాంక్ష రగిలించిన మన విశ్వకవి జాతీయ గీత సృష్టికర్త భారత దేశపు మొదటి నోబెల్ అవార్డు గ్రహీత విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గారి కొనియాడారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**
జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 12 న జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి సత్యమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కె.ఎల్ గ్రూప్, హైదరాబాద్ సంస్థలో గల పికింగ్, ప్యాకింగ్, సార్టింగ్ ఖాళీల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది. వీటి కోసం 10వ తరగతి నుండి డిగ్రీ అర్హులు, ఇంగ్లీష్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇంటర్వ్యూ హాజరు కావాలని ఉపాధి కల్పన అధికారిణి సత్యమ్మ సూచించారు.

## కాలనీ కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్షులుగా బైరం హరికిరణ్

**సూర్య, జగిత్యాల**



హరిత హెవెన్స్ కాలనీ పల్లి కాంపౌండ్ అసోసియేషన్ అధ్యక్షులుగా బైరం హరికిరణ్ ఎన్నికయ్యారు. మంగళవారం రాత్రి జరిగిన ఎన్నికల్లో రెండు సంవత్సరాల కాల పరిమితి కి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా సమిండ్ల రాజేష్ , ఫైనాన్స్ సెక్రటరీ గా కాసం రాజశేఖర్, ఉపాధ్యక్షులు గా బీమనాతిని లక్ష్మణ్, సహ కార్యదర్శి గా దాత్రిక రాజు, గౌరవ అధ్యక్షులు గా నూనె శ్రీనివాస్ లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రాజమల్లయ్య తెలిపారు. గౌరవ సలహాదారులుగా రాజమల్లయ్య, రమేష్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి, కాలనీ లో అన్ని వసతుల కల్పనకై , ఆదర్శ కాలనీగా అభివృద్ధిపరిచేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా పూదరి తిరుపతి పటేల్.

**సూర్య, రామడుగు**



రామడుగు మండల కేంద్ర%శీ% లోని షానగర్ లక్ష్మీ గార్డెన్‌లో ఎన్నికలు జరిగాయి. మండల అధ్యక్షులుగా పూదరి తిరుపతి పటేల్ ప్రధాన కార్యదర్శి సైద నర్సింగం పటేల్, ఉపాధ్యక్షులుగా జంగిలి రాజమౌళి పటేల్ ఉప్పు రామ్ కిషన్ పటేల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట కృష్ణపటేల్ కోశాధికారి ఎనుమల్ల పవన్ సంయుక్త కార్యదర్శి ఉప్పు జలపతి కార్యవర్గ సభ్యులు ఉప్పు మధు, మనీష్ కనకం ఉకు లక్ష్మణ్ మార్కొండ నర్సింగా పటేల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

## పిచ్చికుక్క దాడిలో పలువురికి తీవ్ర గాయాలు.

### - లక్ష్మీపూర్ లో నిద్రిస్తున్న వారిని కరుస్తున్న వైనం...

**సూర్య, రామడుగు**



రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో రాత్రిపూట ఆరు బయట నిద్రిస్తున్న వ్యక్తులను పిచ్చికుక్క దాడి చేసి కొంతమంది వ్యక్తులను కరిచి కాళ్లు చేతులపై గీరి గాయాలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాలలోకి వెళితే రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గత రెండు రోజుల నుండి రాత్రిపూట ఆరు బయట ఇళ్ళ ముందు నిద్రిస్తున్న ప్రజలను అర్ధరాత్రి పూట దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.. వివరాల లోకి వెళితేలక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బందారి సంపత్ మేడి సాయి నారెడ్డి నరసింహారెడ్డి కనుకం సుధాకర్ బైరగుండా అంజయ్య జాడి మల్లేశం అనే వ్యక్తులను ఆరు బయట ఇళ్ళ ముందు నిద్రిస్తున్న వీరిని అర్ధరాత్రి పూట పిచ్చికుక్క వచ్చి కరిచి కాళ్లు చేతులపై గోళ్లతో గీరి (రక్కుతూ ) దాడి చేసి వెళ్ళిపోతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.. గాయపడిన వీరంతా కుక్క కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు వేయించుకున్నట్లు బాధితులు తెలిపారు. గ్రామంలో కుక్కల బెడదను సంబంధిత అధికారులు గ్రామ కార్యదర్శినివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్ల ఎంపికకు ఇంటర్వ్యూ

**సూర్య, సెంటినరీ కాలనీ**
ఆర్జీ–2 ఏరియా వకీల్ పల్లి గనిలో ఉన్న కంటిన్యూస్ మైనర్ యంత్రానికి అర్హత కలిగిన ఉద్యోగులకు సి–గ్రేడ్ ఆపరేటర్ ఎంపికకు వకీల్ పల్లి గని ఏజెంట్ కార్యాలయం నందు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలో అర్హత కలిగిన ఇద్దరు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వకీల్ పల్లి గని ఏజెంట్ ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం (పర్సనల్) %ద% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, గని మేనేజర్ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సేవ చేయడమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లక్ష్యం

## - ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

**సూర్య, వేములవాడ**

రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా సొసైటీ పనిచేస్తుందని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అంశాలపై డైరెక్టర్లతో చర్చించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందిను ఆదేశించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొసైటీల ద్వారా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి, బొల్లారం, చెక్కపల్లి, హన్మాజీపేట, లింగంపల్లి, మల్లారం, నమిలిగుండుపల్లి, వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వేములవాడ పట్టణం, మున్సిపల్



విలీన గ్రామం శత్రాజుపల్లి వార్డులో కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 9వ తేదిన ప్రారంభం చేశామన్నారు. మే 06 లోపు 63 వేల 466.80 వేల వరిధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతుల కోసం సహకార సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయని, సోషల్ మీడియా వేదికగా ఓ రైతు వరిధాన్యం సెంటర్ వద్ద వీడియో తీసి సొసైటీనీ, సిబ్బందినీ అగౌరవ పరిచే విధంగా మాట్లాడటం బాధ కలిగించిందని, ఆ రైతు 26 తేదీన వరిధాన్యం ను కొనుగోలు కేంద్రానికి తీసువచ్చారని, నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఉన్నాయని మాట్లాడరని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు కాలేదన్నారు. రైతులకు అండగా ఉన్నా సొసైటీ పై, సిబ్బంది పై అలా మాట్లాడకూడని వేడుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు ఏర్పడిన సిబ్బందిని సంప్రదించాలని, అందుబాటులో సిబ్బంది లేకుంటే తనని నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వంపై గాని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అధికార యంత్రాంగం పై రైతులెవరు ఆరోపణలు చేయవద్దని, సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయవద్దని కోరారు. సోషల్ మీడియాలో రైతు చేసిన ఆరోపణలను ముక్తకంఠంగా పాలకవర్గ%శీ% కండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఈఓ లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోటరాజు, జేసింత, వెంకటేశం, అమృత, మల్లేశం, సంజీవ రెడ్డి, లచ్చిరెడ్డి, సురేందర్ రెడ్డి, భూలవ్వ, రాజయ్య గౌడ్, రమేష్,తదితరులు ఉన్నారు.



## 31 ఏళ్ళ తర్వాత కలుసుకున్నారు... సాధక బాధలు మాట్లాడుకున్నారు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో బుధవారం ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. 1993–94 వ సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు ఈ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 31 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను సంతోషాలను నెమరువేసుకున్నారు. సాధక బాధలు మాట్లాడుకున్నారు. కుటుంబాల గురించి చర్చించుకున్నారు. అప్పుడు ఇక్కడ ఉపాధ్యాయులుగా పనిచేసి వరంగల్ లో ఉంటున్న గణపతి శర్మ ను ఘనంగా సన్మానించారు. సహపంక్తి భోజనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా మొక్కలు నాటిన దంపతులు..

**సూర్య, బోయినపల్లి.**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చిందం రమ-తిరుపతి దంపతులు వారి పెళ్లిరోజు సందర్భంగా వారి పంట చేను వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగిన పల్లి సంతోష్ కుమార్ తలపెట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ప్రకృతి హరిత దీక్ష భావితరాలకు రక్ష అంటూ, ప్రజలందరూ తమ పుట్టినరోజు,పెళ్లిరోజు వేడుకల్లో,ఏదైనా శుభకార్యాలలో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తడగొండ తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్, శీలం తిరుపతిరెడ్డి, అన్నారం మల్లయ్య,విలాసాగర్ వెంకటేష్,మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సిరిసిల్లలో బిజెపి సంబరాలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**

ఆపరేషన్ సింధూర్ పేరిట ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ స్థావరాలపై దాడి చేయడానికి హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు చేశారు. ఫహల్గాం ఉగ్రవాదుల పైశాచిక చర్యకు భారత్ దీటుగా స్పందిస్తూ ఆపరేషన్ సింధూర్ తో దాయాది దేశానికి వార్నింగ్ ఇస్తూ, వారి స్థావరాలపై దాడులు చేస్తూ దేశ సత్తాను చాటిన సైనిక దళాలకు ప్రధాని మోడీకి సెల్యూట్ చేస్తూ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల లక్ష్యంగా జరిపిన దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు అన్ని దేవాలయాల్లో ప్రత్యేక,పూజలు ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు.పహల్గాం ఉగ్రవాద దాడిలో హిందువులు మరణించడంపై ప్రతికార చర్య ప్రారంభించిన ఇండియన్ ఆర్మీకి తామంతా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆడెపు రవీందర్,మ్యాన రాంప్రసాద్,భాస్కర్, ప్రతాప్,నరేష్,శ్రీహరి,రాజు,నరసయ్య,శ్రీనివాస్, చందు,శేఖర్,వైశాలి,మాధవి,హరీష తదితరులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా ఆరాధన ఉత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా ఆరాధన ఉత్సవం జరిగింది. బ్రహ్మంగారు జీవసమాధి అయి 332 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఐలాపురం బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి ధర్మపురి కిషన్, కోశాధికారి కాసుల సత్యనారాయణ, కట్ల రాజమౌళి, వనపర్తి నరసింహాచారి, దేవరకొండ సత్యనారాయణ తో పాటు సెంటినరీ కాలనీ, రత్నాపూర్, పన్నూర్, కల్వచర్ల, నాగేపల్లి గ్రామాల నుండి భారీగా భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితక్క ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క ను హైదరాబాద్ లో మంథని బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దళిత బంధుపై పలు అంశాలను వివరించారు. త్వరలోనే హైదరాబాద్ లో దళితబంధు పై రాష్ట్ర వ్యాప్తంగా సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షుడు ఉట్ల శ్రీను, మంథని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గద్దల శంకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## 10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థినిలకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు పదవ తరగతి పరీక్షల ఫలితాలలో 500కు పైగా మార్కులు సాధించడం జరిగింది. అందులో భాగంగా మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినులను ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి మార్కులు తెచ్చుకున్న వి.రిషిత (547), ఏం.ప్రత్యూష (546), ఏం.మనస్విత (525), జె.తేజస్విని(505) అభినందనలు తెలుపుతూ, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టె సందీప్, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, గ్రామ కార్యదర్శి శ్రీధర్, హెడ్ మాస్టర్ శోభన్ రావు, లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్, పాఠశాల సిబ్బంది సత్యనారాయణ, శ్రీనివాస్, మైలగని రాజు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని అంగడి బజార్ లో విజయవంతంగా మూడవ వారం చిరువర్తకులకు మరియు ప్రజలకు 8 ఇంక్లైన్ లైన్ కాలనీకి చెందిన శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎస్ ఎం ఎస్ ప్లాంట్ ఆఫీసర్ నూక రమేష్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి ,లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎండాకాలంలో వేడి వల్ల చాలామందిలో మైకం, భయం, వికారం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయని, ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి సభ్యులు భాస్కర్, సమ్మయ్య, స్వరూప, రాజ్యలక్ష్మి, షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు పాల్గొన్నారు.



## పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి రజిత.

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి )జిల్లా వైద్యాధికారి రజిత బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్ రిపోర్టులు ఫార్మసీ రికార్డులను ఆస్పత్రిని పరిశీలించారు. ఏఎన్ఎం సూపర్వైజర్ లతో సమావేశం నిర్వహించారు. సాధారణ ప్రసవాలు ఎన్సీడీ డయాబెటిక్ క్యాన్సర్ చిన్నపిల్లలకు సంబంధించిన టీకాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తపల్లి సబ్ సెంటర్ పెర్ఫార్మెన్స్ తక్కువగా ఉందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యాంజినేనా డి ఐ ఓ సంపత్ కుమార్ పిహెచ్ సి వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ఓ రమేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్టేడియంలో వేసవి క్రికెట్ క్యాంపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ రాణీ రుద్రమ దేవి స్టేడియంలో వేసవి క్రికెట్ క్యాంపు నడుస్తుంది. స్థానిక చిన్నారులు ఉదయం పూట ఈ క్యాంపు లో పాల్గొంటున్నారు. క్రికెట్ లో మెళకువలు నేర్చుకుంటున్నారు. బ్యాటింగ్, బౌలింగ్ ఎలా చేయడం, ఫీల్డింగ్ లో మెళుకువలను ఆర్జీ-3 స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కే.వి.నరసింహా రెడ్డి నేర్పిస్తున్నారు. ఉదయం 06.00 గంటల నుంచి 09.00 గంటల వరకు స్టేడియం లోని నెట్ లలో చిన్నారులు శిక్షణ పొందుతున్నారు.



# జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు ..

## - రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ..

**.సూర్య బోయినపల్లి..**

బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు తడగొండ గ్రామంలో మే 1 నుంచి 7 తారీఖు వరకు జాతీయ సేవా పథకం (%చీూూ%) కార్యక్రమంను చేపట్టారు ఈ ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామ సర్వే, పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి పశువుల్లో వచ్చే వ్యాధులు మరియు వాటి లినిర్మూలనలి గురించి తెలిపారు. వయ్యా రిభామ దాని నష్టాల గురించి అవగాహన ,స్వచ్ఛత హి సేవ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టారు. వృద్ధ ఆశ్రమంలో సేవ ఆర్థిక సహాయం అందచేశారు. అంతేకాకుండా, ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. భూ పరిరక్షణ కార్యక్రమం లో భాగంగా మట్టి పరిక్షకోసం నమూనాలను సేకరించడ%శీ%, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఉచిత రక్త పోటు మరియు మధుమేహ పరీక్షలు అందించారు. అనంతరం



రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు

కార్యక్రమ%శీ%లో భాగంగా రైతులకు ఆధునిక వ్యవ సాయం, సాగు నీరు ఆదా, తడి పొడి విధానం, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు . పంట మార్పిడి, తెగుళ్ల తీవ్రతను తగ్గించడం, వానాకాలం, యాసంగి పంటల సాగుపై పలు సూచనలు చేశారు. భూసార పరీక్షలు ఆధారంగా రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం , జిల్లా పట్టు పరిశ్రమ ఉద్యానవన అధికారి లత , వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్. శ్రీ లత , బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ , సునీత దేవి , అదనపు వ్యవసాయ సంచాలకులు రామా రావు ,వ్యవసాయ పరిశోధన కేంద్రం హెడ్ సైంటిస్ట్ ఉషా రాణి ,మండల వ్యవసాయ అధికారి ప్రణిత , మండల పశు వైద్య అధికారి సతీష్ , జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త డాక్టర్ మధన్ మోహన్ రెడ్డి , మండల ఉద్యానవన అధికారి లోకేష్ , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రమేష్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ రమేష్ ,మాజీ జడ్పీటీసీ లక్ష్మీపతి ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రావ్ ,కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు , ఇఫ్కో ప్రతినిధులు బాలాజీ , %చీం౦% ఆఫీసర్ ఇన్చార్జి డాక్టర్ మాధవి ,డాక్టర్ అరుణ్ బాబు , విద్యార్థి వాలంటీర్ లూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

## - ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య ముత్తారం**

వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. యాసంగి పంట కొనుగోలులో కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి



వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని, ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ హమాలీల, రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ముత్తారంలో జాతీయ రహదారి పనుల పరిశీలన ముత్తారం మండల కేంద్రంలో జరుగుతున్న వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఏపీఎం పద్మ, ప్రసాద్, గోపాల్ రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త జరిగే సమ్మెను జయప్రదం చేయండి

## - కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించే సమ్మె విజయవంతం చేయాలనీ ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 11 ఏ గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ%ఔ%. కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడలు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని, కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని, గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లకు



వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్ కు హెచ్ఎంఎస్ అధ్యక్షుడు జక్కుల నారాయణ అధ్యక్షత వహించగా హెచ్ఎంఎస్ కేంద్ర నాయకులు తిప్పారపు సారయ్య , ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాములు, టీఎస్ యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి సమ్మె రాజయ్య , టీఎన్టియుసి రాష్ట్ర నాయకులు ఏడు కొండలు, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్ , జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్, ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాయమల్లు, జీడీకే 11 ఏ ఫిట్ సెక్రటరీ కిరణ్ కుమార్, జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) ఆర్ జి-1 డివిజన్ కార్యదర్శి చింతల శేఖర్ ,కుమారస్వామి, దామోదర్ రెడ్డి, ఎస్.రవీందర్, ఫయాజ్,ఎస్.బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మండల విద్యావనరుల కేంద్రాన్ని సందర్శించిన డి ఈ ఓ.

**సూర్య ఓదెల**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల మీద డిఇఓ మాధవి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఓదెల ఎంఈఓ ఎర్ర రమేష్ తెలిపారు. 10వ తరగతి ఫలితాలు, సమ్మర్ క్యాంప్ లు, సప్లిమెంటరీ పరీక్ష లకు ముందస్తు చర్యలు, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించాల్సిన దుస్తుల, పాఠ్య పుస్తకాలు, అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యం లో జరుగుతున్న భావన నిర్మాణాలకు సంబంధించిన పనులు, పాఠశాల భవనాలకు రంగులు లాంటి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకొని వీలైనంత తొందరగా వాటిని కంప్లీట్ చేసి బడి బాట సమయానికి అన్ని సిద్ధం అయ్యే విధంగా ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాధవి పాఠశాల విద్యార్థులకు అందించే దుస్తులు కుడుతున్న మహిళ సంఘాలను కలిసి ప్రత్యక్షంగా పని ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో ఓదెల మండల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎంఈఓ రమేష్ తో పాటు ఓదెల మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరిని ఆమె అభినందించారు. సమావేశం లోఎంఈఓ ఎర్ర రమేష్ , క్లస్టర్ హెడ్మాస్టర్ లు లక్ష్మీ నారాయణ, ఎట్టం శ్రీనివాసులు, సి ఆర్ పి లు,%వీ×ూ% కో ఆర్డినేటర్ లు ,%జజూ% ఐ ఆర్ టి టీచర్ గాయత్రి , ఏ పీ ఎ లతా మంగేశ్వరి పాల్గొన్నారు.

# గుడిసె కూలింది...ఆదుకోండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ శివరాం నగర్ లో బూర నారాయణ గుడిసె కూలిపోయింది.గత నాలుగు రోజుల క్రితం వచ్చిన గాలి దుమారానికి రేకులు ఎగిరిపోగా గుడిసె కూలిపోయింది. దీంతో ఆయన తీవ్రంగా నష్టపోయారు. తన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మరియు స్థానిక అధికారులను కోరుతున్నారు.

# జేఎన్టీయూ లో ప్రారంభమైన సాంకేతిక పండుగ

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక పండుగ ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఫెస్ట్ ను కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కళాశాలకు చెందిన ఆరు బ్రాంచ్ ల విద్యార్థులు టెక్నికల్ ఫెస్టివల్ భాగంగా పలు ఆకర్షణీయమైన ప్రాజెక్టులను తయారు చేశారు. దీనికి తోడు ఎంటర్టైన్మెంట్ కు నాన్ టెక్నికల్ ఫెస్ట్ క్రింద పలు ఆటలు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, ఉద్యోగులు తిలకించారు. సాయంత్రం తృతీయ సంవత్సరం విద్యార్థుల ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పైనుండి పడి గీతా కార్మికునికి గాయాలు

**సూర్య మంథని**

మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన వంగల శంకర్ గౌడ్ తాటి చెట్టు పైనుండి క్రిందపడి గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. శంకర్ గౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి అనుకోకుండా మోకు జారి కిందపడడంతో కాలు, చెయ్యి, తల, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించారు.

# త్రివిధ దళాలకు అభినందనలు

**సూర్య సారంగపూర్**

గత రాత్రి పాక్ క్రమిత కాశ్మీర్లోని తీవ్రవాద కేంద్రాల లక్ష్యంగా భారత త్రివిధ దళాలు జరిపిన దాడిని అభినందిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహాల్గంలో తీవ్రవాదులు ఆర్మీ వేషధారణ వచ్చి హిందువులను హత మార్చడం హేయమైన చర్య అన్నారు. భారత ఆర్మీ తో పాటు త్రివిధ దళాల చాకచక్యంగా గత రాత్రి తీవ్రవాద కేంద్రాల లక్ష్యంగా చేసుకొని తీవ్రవాద స్థావరాలను అంతమొందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు.